## బీఎస్పీ గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా జక్కని సంజయ్ కుమార్



శంకరపట్నం, నవంబర్ 10, (మనం న్యూస్): శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన చక్కని సంజయ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీలో రాష్ట్ర అధికార ప్రతినిధి గా వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకుగాను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జక్కని సంజయ్ కుమార్‌కు గజ్వేల్ అసెంబ్లీ శాసన సభ అభ్యర్థిగా నియమించారు, అతనికి సహకరించిన బిఎస్పీ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ భారత్'



లక్షెట్టిపేట్, నవంబర్ 10, (మనం న్యూస్): ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని కలుపు మొక్కలు, గడ్డి, చెత్త చెదరాన్ని తొలగించారు. మొక్కలకు నూతనంగా గుంతలు తవ్వి నీటి సరఫరాను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి అధ్యాపకులతో కలిసి స్వయంగా తాము కూడా పరిసరాలను శుభ్రపరుస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మంచి ఆరోగ్యం, ప్రకృతి సమతుల్యత పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమని వివరించారు. పరిసరాల పరిశుభ్రతపై గాంధీజీ మాటలు నేటికి అనుసరణీయమని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతి విద్యార్థి తమ పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి




కరీంనగర్‌బ్యూరో, నవంబర్ 10, (మనంన్యూస్): అసెంబ్లి ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి పమెలా సత్పతి తెలిపారు. శుక్రవారం నామినేషన్‌ల స్వీకరణకు చివరిరోజు కావడంతో మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు వచ్చిన నామినేషన్ వివరాలు, వాటితో దాఖలు చేసిన పత్రాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారులు వచ్చిన నామినేషన్ లను పరిశీలించి నామినేషన్‌ల స్వీకరణ అనంతరం నిర్వర్తించాల్సిన పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు లక్ష్మి కిరణ్, మహేశ్వర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాలనలో మార్పు కోసం.. బిజెపి వైపు జనం

తిమ్మాపూర్, నవంబర్ 10, (మనం న్యూస్): మార్పు కోసం బిజేపి... జనం కోసం అరెపల్లి మోహన్.. అనే నినాదంతో బీజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి, నర్సక్కపేట్, తదితర గ్రామాలలో ఆరెపల్లి మోహన్ ప్రజా దీవెన యాత్ర కోలాహలంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, అభిమానులు, పార్టీ శ్రేణులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఆరెపల్లి మోహన్ సమక్షంలో పార్టీలోకి భారీ సంఖ్యలో యువకులు, ప్రజాప్రతినిధులు పార్టీలో చేరగా, వారికి బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి, నరేంద్ర మోడీ నాయక త్వంలోని బిజెపి మేనిఫెస్టోతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిజెపి పార్టీకి మద్దతి ఇచ్చి పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులతో పాటు ప్రజా ప్రతిని ధులు, పార్టీ శ్రేణులు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



హుజూరాబాద్ టౌన్, నవంబర్ 10, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీకి హుజూరాబాద్ నియోజకవర్గంలో రోజు రోజుకు ఆదరణ పెరుగుతూనే ఉంది. వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రాత్రి ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ మాజీ ఎంపిటిసి రామిడి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ ఉప్పుల జనార్ధన్ రెడ్డిల అధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే శుక్రవారం హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ స్వగృహంలో తాళ్ళపల్లి రమేష్, సొల్లు బాబుల అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు అభివృద్ధి సంఘం అధ్యక్షులు మాడ్గుల ఓదెలు, పట్టణంలోని 18వ వార్డుకు చెందిన ప్రతాప తులసి – శ్రీనివాస్‌లు పార్టీలో చేరారు. వారికిపార్టీకండువాకప్పికాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

# స్థానికేతరులను తరిమి కొడదాం... స్థానికునికే పట్టం కడుదాం

- ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్




బెల్లంపల్లి, నవంబర్ 10, (మనం న్యూస్) : బెల్లంపల్లి స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిసింగతి సాంబయ్య సబ్బని రాజేంద్రప్రసాద్ ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష భావాలు మెండుగా ఉండి, గత 17 సంవత్సరాలుగా పార్టీలో, విద్యార్థి సంఘంలో రాష్ట్రస్థాయిలో పనిచేసి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో ఉద్యమాలు నిర్మించిన,పోరాటాలు చేసిన ప్రజల పక్షపాతి, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించిన విద్యార్థినేత, యువకుడు, జిల్లా ప్రజలకు సుపరిచితుడు, ఎన్నో కేసులను, నిర్బంధాలను ఎదుర్కొన్న సబ్బని రాజేంద్రప్రసాద్ ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని, జిల్లాలో, రాష్ట్రములో పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేస్తాడన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి సబ్బనిరాజేంద్రప్రసాద్ మాట్లాడుతు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీజాతీయ కార్యదర్శి కుల్దీప్ సింగ్, సింగతి సాంబయ్య రాష్ట్రనాయకులకు ధన్యవాదాలు తెలుపుతు పార్టీ సిద్ధాంతాలకు, క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు జిల్లాల్లో తమ వీలును బట్టి బిజెపికి తప్ప, ఇతర ఏదైనా పార్టీకి మద్దతు తెలుపవచ్చు అనే నిర్ణయాన్ని అమలుపరుస్తు బెల్లంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని, ప్రజల బాగోగులు పట్టించుకోని, ప్రజల్లో ఉండని, ఎన్నికలప్పుడు మాత్రమే చుట్టంలా వచ్చి వెళ్లే స్థానికేతరులను నమ్మొద్దని, తరిమి కొట్టాలని, నిత్యం ప్రజల్లో వుండే నాయకులకు, ప్రజల కష్టాలు, సుఖాలు తెలిసిన స్థానికుడికి మాత్రమే ఓటు వేసి గెలిపించాలని, పట్టం కట్టాలని అన్నారు.

## చిగురుమామిడిలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



చిగురుమామిడి, నవంబర్ 10, (మనంన్యూస్) : మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అననంతరం ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ మేనిఫెస్టో ని ఓటర్లకు వివరించారు. కారు గుర్తుపైన ఓటు వేసి మన అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మతం శివప్రసాద్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,రైతు బంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, నాయకులు రైతుబంధు సభ్యులు పన్యాల భూపతి రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కెర సదానందం మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాష ఎస్సీ సెల్ అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య నాయకులు శివాంజనేయులు అన్న కొమురయ్య బెజ్జంకి సంపత్ జిల్లల సదయ్య జిల్లల మల్లయ్య అన్న బాలయ్య తదితరులు ఉన్నారు అలాగే కొండాపూర్ గ్రామంలో కూడా బిఅర్ఎస్ నాయకురాలు సర్పంచ్ శ్రీమతి పెద్దపల్లి భవాని అరుణ్ కుమార్ మాట్లాడుతూ బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారంలో బాగంగా కొండాపూర్‌లో ప్రతి ఇంటి ఇంటి తిరిగి బిఅర్ఎస్ మెని పెస్టో చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయమని అభ్యర్ధించారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడిటి శ్రీనివాస్ వార్డు సభ్యులు బుర్ర మనమ్మ గూళ్ల కనుకయ్య మాతంగి బాబు బింగి లక్ష్మి నారాయణ మాతంగి చిన్న మైసయ్య శనిగరం రాజయ్య రాదరపు అయిలయ్య దరిపెల్లి రాజేందర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రతి గడపకు తీసుకువెళ్లాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 10, (మనం న్యూస్): దీపావళి పండుగ తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, తిరిగి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న మేనిఫెస్టో గురించి తమ డివిజన్, గ్రామంలో ఇంటింటికి,గడప గడపకు వివరించాలని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన నామినేషన్ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు వేలాదిగా హాజరై, తనను ఆశీర్వదించి, మద్దతు తెలిపిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన తనపై 125 కేసులు నమోదు కాగా, అందులో 45 నాన్ బెయిలబుల్ కేసులేనన్నారు. 45 రోజులపాటు జైలు జీవితం గడిపానని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక తనపై ఉన్న కేసులన్నీ కొట్టివేశారన్నారు. తెలంగాణ రాష్ట్రమే గనుక సిద్ధించకపోతే తన జీవితమంతా కోర్టుల చుట్టూ, జైళ్ళ చుట్టూ తిరగడంతోనే గడిచిపోయేదన్నారు. ప్రజల పోరాట చైతన్యంతో, ఉద్యమస్ఫూర్తితో, కార్యాచరణతోనే రాష్ట్రం ఏర్పడగా తనపై ఉన్న కేసులన్నీ కొట్టివేశారన్నారు. 2021లో నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సమయంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నవారు కోవిడ్ నిబంధనల ప్రకారం మాస్కులు ధరించలేదని ఇన్చార్జిగా ఉన్న తనపై హాలియా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు, నాంపల్లి కోర్టులో పెండింగ్‌లో ఉండడం మినహా మరే విధమైన నేరచరిత్ర తనకు లేదని, ఇతర కేసులు గాని తనపై లేవని, ఈ విషయం ఎన్నికల కమిషన్ కు తెలపడం జరిగిందని, తన బాధ్యతగా తనను నమ్మిన ప్రజలకు తెలపడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చానన్నారు. తనపై నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండంనియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొప్ప అవకాశం ఇచ్చారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో మరోమారు గెలిపించాలని, తాను గెలిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానన్న కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటి మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి, కార్పొరేటర్లు గాదం విజయ నందు, కో–ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు తానిపర్తి గోపాల్ రావు, మాదాసు రామ్మూర్తి, తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, చల్లగురుగుల మొగిలి, సింహాచలం రత్నాకర్, గుంపుల ఓదెలు యాదవ్, జక్కుల తిరుపతి, చల్ల రవీందర్ రెడ్డి, దాసరి ఎల్లయ్య, చిప్ప రాజేశం, దొమ్మేటి వాసు, పొగాకుల కొమురయ్య, పిల్లి రమేష్, ముల్కల గోవర్ధన శాస్త్రి, శ్రీనివాసరెడ్డి, హమీద్, శాంత లక్ష్మి, అనుముల కళావతి, మేకల శ్రీకాంత్ యాదవ్, అదర్సండే సమ్మారావు, కాంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఏఐసీసీ కార్యదర్శి తిలక్



వేములవాడ, నవంబర్ 10, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కార్యదర్శి తిలక్ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ లో మహలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున ఉదయం వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఏఐసీసీ కార్యదర్శి ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుండి ఒక సైనికునీ లాగా పని చేయాలని కోరారు. గమ్యం చేరే దాకా ఈ 20 రోజులు నాకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నాంపల్లిలో ఖాళీ అయిన కారు. హస్తం పార్టీ జోరు వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో బిఆర్ఎస్ ,బిజెపి పార్టీల నుండి శుక్రవారం సుమారు 150 మందికి పైగా బిఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆది శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, జడ్పిటిసి నాగం కుమార్, కౌన్సిలర్ బింగి మహేష్, నాయకులు చిలక రమేష్, పాషా, పుల్కం రాజు, పులి రాంబాబు కనికరపు రాకేష్ నాగుల విష్ణు ప్రసాద్, తూమ్ మధు, సయ్యద్ సాబీర్, అక్కనపల్లి నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన సదస్సు, ప్రజా చైతన్య యాత్ర



జ్యోతి నగర్, నవంబర్ 10, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్.ఓ) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్(సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ.) అరుణశ్రీ, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్, సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, పి.డి. అర్బన్(డి.ఎం.సి.) మీడియా అండ్ కమ్యూనికేషన్ నోడల్ ఆఫీసర్ రజిని, రామగుండం స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూపరాణి పాల్గొన్నారు. గోదావరిఖనిలోని 2వ ఇన్ క్లైన్ వద్ద ఉదయం స్వీప్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. రామగుండం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఒ.) అరుణశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ సమయంలో ఓటు హక్కు వినియోగం, పరిశీలన, ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. చైతన్య రథంతో కళా జాత బృందం కళాకారులచే ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన, ఓటు ప్రాధాన్యత గురించి తమ గేయ రచన, ఆట, పాటలతో ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్‌సిబ్బంది,జీడీకే 2వగనిఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- హస్తం తీర్థం పుచ్చుకున్న బిజెపి మండల ఉపాధ్యక్షులు వంశీకృష్ణ



చిగురుమామిడి, నవంబర్ 10, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. బిజెపి మండల ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ తన అనుచరులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే నవాబుపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్న నియోజకవర్గం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రతి కార్యకర్త పొన్నం ప్రభాకర్ అనే భావనతో పనిచేసి, కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పొన్నం సంపత్ షాబుద్దీన్, మైపాల్ రెడ్డి, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కంది నాగరాజు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఠాకూర్ సాయి తేజేశ్వర్ సింగ్, నాయకులు బోయిన్ ప్రశాంత్, వేణు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే సంక్షేమం సాధ్యం

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10, (మనం న్యూస్): సిఎం కెసిఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మహిళలు తాగునీటి కోసం మహిళలు ఎంతో దూరం నడిచి వెళ్లేవారని, రైతులకు సాగునీరు విద్యుత్ కోసం అరిగోస పడ్డారన్నారు. శుక్రవారం గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డితో కలిసి కోనరావుపేట మండలంలోని రామన్నపేట, కొలనూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాకతో ప్రజలు తాగు, సాగు నీరు, కరెంటు కోసం అరిగోస పడ్డారని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని 24 గంటల విద్యుత్, స్వచ్ఛమైన తాగునీరు, నిరంతరం రైతు సాగునీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. అలాగే రైతుబంధు,రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దోపిడిదారుల పాలు చేయవద్దని అణగారిన వర్గాల అభ్యున్నతి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. మరొకసారి అధికారంలోకి వస్తే ప్రతి రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం , వంటగ్యాస్ రూపాయల 400 కి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే మంత్రి కేటీఆర్ సహకారంతో విదేశీ పెట్టుబడులతో స్థానిక యువతకు ఇక్కడే పుష్కలంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఇది కేవలం తమ నాయకుడు కేసీఆర్ కృషి ఫలితమేనని అన్నారు. కొలనూర్‌తో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని, తన గ్రామం మల్కపేటకు వెళ్లాలంటే కొలనూర్ మీదుగానే వెళ్లాలని, ఈ ప్రాంత బిడ్డగా ముందుకు వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే స్థానిక నాయకులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిల ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన బొమ్మ శ్రీరామ్

- సుందరగిరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- భారీ ప్రదర్శనతో నామినేషన్ దాఖలు



చిగురుమామిడి, నవంబర్ 10, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శుక్రవారం భారీ జన ప్రదర్శనమధ్య నామినేషన్ దాఖలు చేశారు. మొదటగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి కోరమీసాల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులతో కలిసి హుస్నాబాద్‌కు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్ షాలోమ్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ హుస్నాబాద్‌లో కాషాయ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త ఓ బండి సంజయ్, ఈటెల రాజేందర్ కావాలన్నారు. గత 20 ఏళ్ల నుంచి ఈ ప్రాంత పరిస్థితులపై తనకు పూర్తి అవగాహన ఉందని, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్నతో కలిసి తాను నియోజకవర్గంలో ప్రతి మూల తిరిగినట్లు తెలిపారు. పదేళ్ల పాటు పాలన సాగించిన బిఆర్ఎస్



హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. సిఎం కెసిఆర్ నుంచి స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ఇక్కడకు వచ్చిన ప్రతిసారి హామీలు ఇవ్వడమే తప్ప వాటిని అమలుచేయడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ దేశాన్ని ఎలా ప్రక్షాళన చేస్తున్నారో, ఎక్కడెక్కడ ఏ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందో అక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. దేశం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబంకు సంబంధించిన నియోజకవర్గాలే అభివృద్ధి చెందుతుంటే మనం ప్రశ్నించొద్దా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇక్కడికి కొత్తగా వచ్చారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఒకటేపూట ముందు వచ్చి ఇప్పుడే ఇల్లు తీసుకున్నాడు ఇప్పుడే వకాలత్ చేస్తుండు. ఇప్పుడే పూజలు చేస్తుండ అంటే ఇది నమ్మేటట్టు ఉంటదా అన్నారు. తాను 20 ఏండ్ల నుండి, తన తండ్రి 40 ఏండ్ల నుండి అధికారం ఉన్నా, లేకున్నా ఈ ప్రాంతాన్ని పట్టుకొని ఉన్నమా లేదా అనేది గుండెమీద చేయి వేసుకొని ప్రశ్నించుకోండి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు కరీంనగర్‌లో చోటు లేక హుస్నాబాద్ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నారన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా ఇక్కడి ప్రజల సమస్యల పరి



ష్కారంలో మమేకమే గత ఇరవై ఏళ్లుగా ముందుకు సాగుతున్నామని శ్రీరామ్ చక్రవర్తి పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమగ్రాభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలి గానీ, కులాల పేరిట రాజకీయాలు సాగించడం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వందకు వంద శాతం అమ్ముడుపోతారని, ఎవరికీ లొంగకుండా, అమ్ముడుపోకుండా మిగిలేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు ముఖ్యమంత్రి పదవిని ప్రకటించిన బిజెపి వైపు యావత్ బిసి వర్గాలు చూస్తున్నాయని, ఈ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అన్ని విధాలా అభివృద్ధి చేశామని ప్రకటించుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలను ఎందుకు తీసుకురాలేదో చెప్పాలన్నారు. ఆయన ఈ ప్రాంతానికి చెందినవారు కాదు కాబట్టే అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కళాశాలలను తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ



కరీంనగర్ క్రైం, నవంబర్ 10, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గల స్టాటిక్ సర్వేలెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్ట్ ను శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అకౌంటింగ్ డే



బెల్లంపల్లి, నవంబర్ 10, (మనం న్యూస్): బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ అకౌంటింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం గోపాల్ అధ్యక్షతన కళాశాల కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కాంపల్లి శంకర్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ ఎం గోపాల్ మాట్లాడుతూ, బీకాం విద్యార్థులకు అకౌంట్స్ పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు.

## నామినేషన్ దాఖలు చేసిన కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్, నవంబర్ 10, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం నామినే షన్ దాఖలు చేశారు. శుక్రవారం మానకొండూరు నియోజకవర్గం కేంద్రంలోని చెరువు కట్ట వద్ద అభి మానులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాలు, నలుమూలల నుండి తరలివచ్చిన వేలాది మంది ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణా రెడ్డి, మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ అధ్య క్షులు మోరపల్లి రమణారెడ్డి, గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా, సీనియర్ నాయకులు ఎలుకపల్లి సంపత్, ఎస్.ఎల్ గౌడ్, గోగురి నరసింహా రెడ్డి, శ్రీగిరి రంగారావు, ధనమనేని సురేందర్రావు, బుడిగ కొండయ్య, గవ్వ రాజేందర్ రెడ్డి, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డిలతో పాటు జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు యువకులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, నవంబర్ 10, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనితభర్త, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. గురు వారం తిమ్మాపూర్, మానకొండూర్ మండల కేంద్రాలలో దేవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావుతో పాటు తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గడ్డం నాగరాజు, మాతంగి లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సాన్వి విద్యార్థులు



కొత్తపల్లి, నవంబర్ 10, (మనం న్యూస్): ఈనెల 11 నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు స్థానిక రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు దొంగల రాజకుమార్, మెరుగవేణి ప్రదీప్ లు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల కళాశాల యాజమాన్యం హర్షంవ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునిందర్ ప్రిన్సిపాల్ సిరిపురం ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు అభినందించారు.

# కరీంనగర్ గడ్డపై 40వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా

- రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్
- అశేష జనసందోహం మధ్య నామినేషన్ దాఖలు
- వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 10, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై 40వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని ఆ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ కుటుంబ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇంత కాలం కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో సాగిన దౌర్జన్యాలకు, అక్రమాలకు తన గెలుపుతో అడ్డుకట్ట వేస్తానన్నారు. కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా శుక్రవారం శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్, వైఎస్సార్ టిపి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నగరం నిండిపోయింది. స్థానిక తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వర్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం పురమల్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ కోట్ల రూపాయలు వెదజల్లినా, ప్రజలు తన వైపే ఉన్నారని, అందరి మద్దతుతో ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ ఎన్నికలతో కరీంనగర్‌లో నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారన్నారు. తాను ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తదనంతరం ఇంతకాలం అధికారాన్ని అడ్డుపెట్టుకుని కబ్జాలు, అక్రమాలకు పాల్పడి సంపాదించిన వారి సొమ్మునంతా కక్కిస్తామని వ్యాఖ్యానించారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, తమ పార్టీ పాలనలోనే ప్రజలకు సమానంగా సంక్షేమ ఫలాలు, అన్ని రంగాల అభివృద్ధి కొనసాగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వస్తోన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి, చేతి గుర్తుపై ఓటు వేసి ఘన విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రోహిత్ రావు, రమ్యారావు, వైద్యుల అంజన్ కుమార్, ఎస్ఏ మోసిన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్యప్రసన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు రహ్మాన్, తాజోద్దీన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అమీర్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య సలీముద్దీన్, సీపీఐ నాయకులు సృజన్ కుమార్, సురేందర్ రెడ్డిలతో పాటు వేలాది మంది ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో 4 లక్షల నగదు పట్టివేత



నస్పూర్, నవంబర్10, (మనం న్యూస్): నస్పూర్‌లోని సీసీసీ పోలీసులు 4లక్షల నగదు పట్టుకున్నారు. శుక్రవారం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్పూర్ గేట్ సమీపంలో హైవే రోడ్‌లో పోలీసులు వాహనలు తనిఖీ చేస్తుండగా నస్పూర్‌కు చెందిన గోవిందుల మల్లేష్ వద్ద 4లక్షల నగదు లభించగా వాటికి సరైన పత్రాలు లేక పోవడంతో ఆ డబ్బును సీజ్ చేసి తదుపరి విచారణ కోసం ఎఫ్ఎస్టీ టీంకి అప్పగించమని సీసీసీఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# ఘనంగా జెపిఆర్ జన్మదిన వేడుకలు

- డయాలసిస్ పేషెంట్‌కు 10వేలు అందజేత
- విద్యా వాలంటీర్‌కు 10వేలు అందజేసిన జెపిఆర్
- కేక్ కట్ చేసి స్వీట్లు, పనులు పంపిణీ



చిగురుమామిడి, నవంబర్ 10, (మనం న్యూస్): చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ గ్రామానికి చెందిన జెపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం సాంబారి కొమురయ్య ఆధ్వర్యంలో చిన్న ముల్కనూర్‌లో ఘనంగా నిర్వహించారు. గ్రామ చౌరస్తాలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.జయప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన ముంజ అనిత అనే మహిళ డయాలసిస్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల నగదును అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్‌కు 10 వేల రూపాయల నగదును అందజేశారు. అనంతరం సాంబారి కొమురయ్య మాట్లాడుతూ జెపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి పేద బడుగు బలహీన వర్గాలకు సహాయం అందించాలని కోరారు. ఇప్పటికే అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న జేపీఆర్ తన ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పిడి వెంకట నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ పైడిపల్లి నరేష్ గౌడ్, సాంబారి కొమురయ్య,బుర్ర తిరుపతి గౌడ్, పైడిపల్లి వెంకటేష్,మారెళ్ల కొమురయ్య, కయ్యం సారంగం, మారెళ్ళ రాములు, కృష్ణ చారి, ప్రశాంత్, అంజయ్య,లింగయ్య, పూదరి పోచమల్లు తదితరులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రేమ్ సాగర్ రావు నివాసంలో రాజశ్యామల, సుదర్శన యాగం



మంచిర్యాల, అక్టోబర్ 10, (మనం న్యూస్ ): మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో వేద పండితుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో మూడు రోజుల పాటు చేసిన పూజలు ,రాజశ్యామల, సుదర్శన యాగం ముగిసింది. ఈ నెల ఎనిమిదవ తేదీన ప్రేమ్ సాగర్ రావు, సురేఖ దంపతులు యాగం ప్రారంభించారు. చివరి రోజైన శుక్రవారం నిర్వహించిన యాగంలో ప్రేమ్ సాగర్ రావు, ఆయన సతీమణి సురేఖ దంపతులు, తల్లి కమలమ్మ, కుమారుడు చరణ్ రావు, కోడలు శైలజ, ఆయన సోదరుడు చిట్టిబాబు,రోజా, సోదరీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. యాగం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మంచిర్యాల ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు సిద్ధించాలని యాగం తలపెట్టినట్లు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.

## జిల్లాలో బిఆర్ఎస్ దుకాణం బంద్

- కాంగ్రెస్ విజయం తథ్యం
- ఏఐసీసీ అబ్జర్వర్ సునీల్ జోషీ పిలుపు


మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 10, (మనం న్యూస్): ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో బిఆర్ఎస్ పార్టీఖేల్ ఖతం అవుతుందని డిసెంబర్ 3న బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని రాష్ట్రంలో పదేళ్లుగా రాక్షస పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలంతా ఏకమై కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసిసి ఎన్నికల అబ్జర్వర్ సునీల్ జోషి పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేక్ వెంకటస్వామి నివాసంలో మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూర్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి అభ్యర్థి గడ్డం వినోద్ లతో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా లోని మూడు నియోజకవర్గ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ఏఐసీసీ అబ్జర్వర్ సునీల్ జోషీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి (కాక ) కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో 40 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ అనుబంధం ఇలానే కొనసాగెందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు వీరిని గుర్తించి టికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న భేదాలు ఉన్నా నామినేషన్ తర్వాత అందరం కలిసి పోయి పార్టీ విజయానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరన దండిగా ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కల సహకారం చేయడం కోసం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే సోనియాగాంధీ కలను సాకారం చేయడం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఐతే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతుతో దండిగా ఉందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.



## భూమాపియా, ఇసుక దందాతో బాల్క సుమన్ కోట్లు దండుకున్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి

బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోగా భూమాఫీయా, కోల్ మాఫీయా, ఇసుక దందాలతో ఇక్కడి ఎమ్మెల్యే బాల్క సుమన్, కోట్ల దోచుకున్నారని చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల పేర్లతో 70 వేల కోట్లను, మిషన్ భగీరథలో 40 వేల కోట్లకు అవినీతికి పాల్పడ్డాడని విమర్శించాడు. తెలంగాణ ఏర్పడ్డ నాటికి 60 వేల కోట్ల అప్పు రాష్ట్రాన్ని పదేళ్లలో మరో ఆరు లక్షల కోట్లు అప్పు చేశాడని పేర్కొన్నారు. అప్పు తెచ్చిన రూపాయలతో ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు బంగారు తెలంగాణ పేరు చెప్పి ఆయన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారడని విమర్శించాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అవినీతిపై సమగ్ర విచారణ చేస్తామని, అవినీతి పాల్పడ్డ వాళ్ళు కటకటాల వెనక్కి పోవడం తప్పదని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని, ప్రతి గ్రామంలో ప్రజలు తమ సమస్యలు చెపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నాడు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు నియోజకవర్గాల నాయకులు స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు , రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి ,మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.
- హుజురాబాద్‌టౌన్, నవంబర్ 10( మనం న్యూస్)

